**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
తేది : 23 జూన్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల జి.వోను వర్తింపజేయాలని కోరుతూ...**

ఆర్యా!

15 సంవత్సరాల నాడు ఆనాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి గారు వెలుగొండ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారు. గడిచిన 15 సంవత్సరాలుగా నత్తనడకన నడుస్తున్న ఈ ప్రాజెక్టును మీరు వేగంగా పూర్తిచేస్తామని ప్రకటించడంతో రైతాంగంలో ఆశలు చిగురించాయి. నిరంతరం కరువు కాటకాలకు గురవుతున్నటువంటి ఈ ప్రాంతం రైతులు ఈ 15 సంవత్సరాల కాలంలో ఆర్థికంగా మరింత చితికిపోయారు. ఈ ప్రాజెక్టు క్రింద 11 గ్రామాలు పూర్తిగా మునిగిపోయి నిర్వాసితులవుతున్నారు. ఎన్నో ఏళ్ళుగా ఆ భూముల్ని నమ్ముకొని కష్టనష్టాలకు ఓర్చి శక్తికొలది ఇళ్ళ నిర్మాణం చేసుకొని జీవిస్తూ వస్తున్న వీరికి న్యాయమైన పునరావాస ప్యాకేజీ ఇస్తారని ఆశిస్తున్నారు. ప్రాజెక్టు క్రింద మునిగిపోయే గ్రామాలుగా పేర్కొనడంతో 15 ఏళ్ళుగా ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని ఈ 11 గ్రామాల్లో చేపట్టలేదు. అటు వ్యవసాయం సరిగ్గాలేక ఇటు అభివృద్ధి లేక గ్రామాలు కునారిల్లుతున్నాయి. వారికి న్యాయమైన పునరావాసం ఇస్తామని అధికారులు ప్రకటించినా ప్యాకేజీ న్యాయ బద్ధంగా లేదు. ఇప్పుడు మీరు ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రకటించడంతో నిర్వాసితులు తమకు న్యాయం జరగాలని కోరుతున్నారు. పోలవరం ప్రాజెక్టు క్రింద ఏ రకమైన ప్యాకేజీ నిర్వాసితులకు ఇస్తున్నారో ఆ ప్యాకేజీనే ఇక్కడ కూడా ప్రభుత్వం అమలు చేయాలని కోరుతున్నాము. 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం అందించాలని, రూ.20 లక్షలు, 18 సం॥లు నిండిన యువతీ, యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు, 5 సెంట్ల స్థలం ఇవ్వాలని, చదువుకున్న యువతీ, యువకులకు ఇంటికో ఉద్యోగం కల్పించాలని వారు కోరుతున్నారు.

ఇటీవల మంత్రి ఆదిమూలపు సురేష్‌గారు మొదటి సొరంగం ద్వారా 2020 సెప్టెంబరులో రైతులకు నీళ్ళు ఇస్తామని ప్రకటించడంతో నిర్వాసితుల్లో ఆశలు చిగురించాయి. కనుక తమరు సానుకూలంగా స్పందించి నిర్వాసితులను ఆదుకుంటారని ఆశిస్తున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి